# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



### ❖ ధర్నాలు చేసిన రోజులు గుర్తున్నయ్..

లక్ష్మణచాంద, నవంబర్ 27 : కాంగ్రెస్ గవర్నమెంట్ కాలంలో కరెంటు లేక పంటలు ఎండిపోతుంటే సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నాలు చేసినం. రైతులమంతా రోడెక్కినం. కరెంటు సక్రమంగా లేక ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే లంచాలు ఇచ్చి బాగు చేయించుకున్నం. కాంగ్రెస్ లీడర్ల వెంట తిరిగితేగాని ట్రాన్స్‌పార్మర్ వచ్చేది కాదు. రైతులు వ్యవసాయం వదిలి రోడ్డెక్కిన రోజులు గుర్తున్నయ్. ఇగ మేం ఎవుసం జేసుడా.. మీ ఎన్కనే తిరుగుడా.. అవే రోజులు తిరిగి రావాలని కాంగ్రెస్ కోరుకుంటున్నది. నీ గవర్నమెంటు వద్దు, నీ కరెంటు వద్దు. మాకు కేసీఆరే ముద్దు.

**- కుంటాల శ్రీనివాస్, చామన్‌పెల్లి, లక్ష్మణచాంద మండలం**





### ❖ కాంగ్రెస్‌ను పారద్రోలుదాం..

లక్ష్మణచాంద, నవంబర్ 27 : రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీని రైతులంతా పారద్రోలాలి. మూడు గంటల కరెంటుతో పంటలు ఎండి, రైతులు పేదలు కావాలని కాంగ్రెసోళ్లు చూస్తున్నరు. రైతులను రాజు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ రైతుల పార్టీ. అదే పార్టీ గెలవాలి, కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి. కాంగ్రెసోళ్లు మూడు గంటలిస్తమ న్నరు. కానీ. రెండు గంటలు కూడా ఇచ్చేలా లేరు. రైతులకు కరెంటు ఎందుకు. అసలు వ్యవసాయం ఎందుకంటారు. రైతులంతా కాంగ్రెస్ నాయకుల కుట్రలను పసిగట్టాలి. కాంగ్రెస్‌ను ఓడించాలి. మళ్లా పాత రోజులు తెచ్చుకోవద్దు.

**- బొమ్మనె రాజేందర్, చామన్‌పెల్లి, లక్ష్మణచాంద మండలం**



### ❖ కాంగ్రెసొద్దు.. కరెంటు కష్టాలొద్దు..

లక్ష్మణచాంద, నవంబర్ 27 : కాంగ్రెసోళ్లు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అంటున్నరు. అప్పట్లో ఏడు గంటలిస్తేనే నీరు సరిపోయేది కాదు. మూడు గంటలు ఏలా సరిపోతయ్ ఎనకటి కష్టాలు రావాలని రైతులెవరు కోరుకోరు. 24 గంటల కరెంటు లేకుండా రైతులు వ్యవసాయం చేయలేరు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి అవకాశం ఇస్తే రైతులకు తిప్పలు తప్పవు. మూడు గంటలిస్తే మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం ఖాయం. కాంగ్రెసొద్దు. మాకు కష్టాలొద్దు.

**- బూసి చిన్నయ్య, ధర్మారం, లక్ష్మణచాంద మండలం**

### ❖ 3,5 హెచ్‌పీ మోటర్లను ఏం చేయాలి?



*లక్ష్మణచాంద, నవంబర్ 27 : రేవంతర్‌రెడ్డి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నడు. మరి ఇప్పుడున్న మోటర్లను ఏం చేయాలి. తుక్కుకు అమ్మే యాలా? పోనీ మాకు 10 హెచ్‌పీ మోటర్లు ఎవరు కొని స్తరు. నీవు కొనిస్తవా. కొత్తగా పైపులైన్లు నీవు వేస్తవా. అంత సొమ్ము నువ్వేమన్నా ఇస్తవా. నీ కరెంటు వట్టిది.. నువ్వు అచ్చుడు వట్టిది. మమ్మల్ని ఏం చేయాలని చూస్తున్నరు అసలు. మేము సంతోషం గానే ఉన్నం. మమ్ములను ఇబ్బందులపాలు జెయ్యాలని చూడకున్రి. 5 హెచ్‌పీ మోటర్లే మాకు చాలు. నీ 10 హెచ్‌పీ మోటర్లు మాకొద్దు. మమ్ము లను వదిలెయ్యున్రి. నీ మూడు గంటల కరెంటు మాకు వద్దే వద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం రాదు. మాకు మూడు గంటల కరెంటు కష్టాలు రావు. తిరిగి ముఖ్యమంత్రి కేసీఆర్ రావడం ఖాయం.*

**- మంద సాయన్న, కంజర్, లక్ష్మణచాంద మండలం**



### ❖ రైతులను ముంచడమే..

*దస్తురాబాద్, నవంబర్ 27 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవ సాయానికి మూడు గంటల కరెంటిస్తామని చెప్పడం రైతులను నట్టేట ముంచడమే అవు తుంది. వాళ్లు ఇచ్చే మూడు గంటల విద్యుత్‌తో గుంట కూడా పారదు. మూడు గంటల పవర్‌తో ఎవుసం మూలకు పడుతది. మళ్లీ కథంతా మొద టికి వస్తది. ప్రస్తుతం రోజంతా విద్యుత్ సరఫరా ఉండడంతో అవసరమైన సమయంలో బోరు వేసుకొని నీరు పారిస్తున్నాం. 10 హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం కుదరదు. 24 గంటల కరెంటిస్తున్న కేసీఆర్ సారేకే మా మద్దతు.*

**- బత్తుల రాజన్న, రైతు, గొడిసేర్యాల**

## భూములు బీళ్లుగా మారుతయ్

### కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలుపడ్డం

■ ఎవుసమంటే భయపడేలా చేసిన్రు ■ కరెంటియ్యక నరకం చూపిన్రు

■ ఆ పార్టీ నాయకుల తీరుపై రైతుల గరం..

**'కాంగ్రెసోళ్లు చెబుతున్న మూడు గంటల కరెంటితో ఎవుసం చేయలేం. వారి మాటలు నమ్మితే భూములు బీడు పెట్టుకోవాల్సిందే. అప్పట్ల కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలు పడ్డాం. ఎవుసం చేయడమంటేనే భయపడేలా చేసిన్రు. కరెంటియ్యక, నీళ్లియ్యక నరకం చూపిన్రు. ఎరువుల కోసం షాపుల కాడ తెల్లవార్లూ లైన్ కట్టుకొని నిలబడేవాళ్లం. పోలీసులను పెట్టి కొట్టిపిచ్చిన్రు. అప్పసొప్పు చేసి అష్టకష్టాలు పడి పంట పండిస్తే సక్కగ కొనే టోళ్లు కూడా ఉండకున్రి. ధర కూడా అంతంత మాత్రమే ఇస్తున్రి. ఇప్పుడేమో రైతుల బాధలన్నీ పోయి నయి. 24 గంటలు ఉచితంగా కరెంటు ఇస్తున్నరు. చెరువులు, కుంటలు, కాలువలు యాడ చూసినా నీళ్లే పారుతున్నయ్. బోర్లల్ల కూడా నీళ్లు బాగా ఊరుతున్నయ్. అప్పుడు పట్టించుకోని కాంగ్రెసోళ్లు ఇప్పుడెట్లా పట్టించుకుంటరు. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయం. వారిని దగ్గరికి రానియ్యం..' అని రైతులు స్పష్టం చేస్తున్నారు.**

### ❖ వ్యవసాయం చేసేటోళ్లకు తెలుస్తది..



*దస్తురాబాద్, నవంబర్ 27 : వ్యవసాయం చేసే వాళ్లకు తెలుస్తది కరెంట్ ఎన్ని గంటలు కావాల్నో, బాధలు ఎలా ఉంటాయో. కాంగ్రెస్ పాలనలో రాత్రి, పగలు తేడా లేకుండా ఎప్పుడో కరెంట్ ఇచ్చెటోళ్లు. దీంతో ఎప్పుడొస్తుందో తెల్వక పొలాల వద్దనే జాగారం చేసేటోళ్లం. కరెంటు ఎప్పుడొస్తే అప్పుడు మోటర్ ఆన్ చేసేవాళ్లం. సగం మడి పారుతుందో లేదో మళ్లీ కరెంట్ పోతుండే. కరెంటు వచ్చేదాక ఎదురు చేసి మోటర్ పెట్టేవాళ్లం. గదా ఎవుసమంటే. కేసీఆర్ పాలనలో ఆ పరిస్థితి లేదు. 24 గంటలు ఇస్తుండడంతో మాకు వీలున్నప్పుడు మోటర్ పెట్టుకుంటున్నం. జాగారం చేసుడు లేదు. మూడు గంటల కరెంట్‌తో మళ్లీ కన్నీళ్లే మొదలవుతాయి. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తం అనుకుంటున్నారు. వారు వచ్చేది లేదు. సచ్చేది లేదు.*

**- పిల్లి గంగన్న, రైతు, దేవునిగూడెం, దస్తురాబాద్ మండలం**

### ❖ కర్ణాటకకు కరెంటిస్తరేమో..



*లక్ష్మణచాంద, నవంబర్ 27 : కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంటిస్తే పంటలు పండించుకోవాలంటే రాత్రంతా చేల వద్ద జాగారం చేయాల్సిందే. అంతజేత్తె పొలం పారుతదా అంటే అదీ లేదు. ఆ మూడు గంటలతోటి ఎన్ని గుంటలు పారాలె. అట్ల ఎన్ని రోజులు పట్టాలె. ఇగ పొలమంతా ఎండుడేనా. ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల కరెంటిచ్చి వ్యవసాయానికి సహాయం చేస్తుంటే.. చేతి పార్టీ వాళ్లు మూడు గంటలు చాలంటున్నరు. కరెంటు లేక అప్పట్లో జనరేటర్లను వాడాల్సి వచ్చింది. ఆ కష్టాలను ఇంకా మర్చిపోలేదు. మూడు గంటలిచ్చి మిగతా కరెంటును కర్ణాటకకు పంపిణీ చేయాలని చూస్తున్నరు. రైతులకు రావాల్సిన కరెంటును అమ్మి కమీషన్లు తీసుకుంటారేమో. రైతులెవరూ కాంగ్రెస్‌కు మద్దతు తెలుపరు.*

**- నల్ల లక్ష్మారెడ్డి, కంజర్, లక్ష్మణచాంద**

### ❖ పేదరికం తాండవిస్తది..



*ఖానాపూర్ రూరల్, నవంబర్ 27 : నాకు రాంరెడ్డిపల్లె గ్రామ శివారులో ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. కరెంట్ మోటర్ పారకం మీదనే ఆధారపడి పంట పండిస్తా. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో మూడు గంటల కరెంటిచ్చి రైతులను ముంచిన్రు. రాత్రంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారకం చేస్తుంటిమి. అంత కష్టపడ్డా పవర్ సరిపోక పొలం ఎండుతుండే. రైతులను నష్టపరిచింది, పేదరికంలోకి నెట్టేసింది కాంగ్రెస్సే. ఇన్ని దుర్మార్గాలు చేసి మళ్లీ గెలిపించండి అంటూ ఇండ్ల చుట్టూ తిరుగుతున్నరు. ఓటు అడిగితే ఎందుకేయాలని బరాబర్ అడుగుతం. కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకే వేయాలని ప్రచారం చేస్తాం.*

**- లెక్కల రాజ్‌కుమార్, రైతు, సత్తనపల్లి, ఖానాపూర్ మండలం**